కోవిడ్-19 వాక్సిన్

# వాస్తవాలు తెలుసుకోండి.

ఇప్పుడు 12+ వయస్సుల వారికి కూడా లభ్యం

మీ బిడ్డను రక్షించండి. మీ కమ్యూనిటీని రక్షించండి.

## టీకా వేయించినప్పుడు పిల్లలు మరియు యువజనులు అత్యంత సురక్షితంగా ఉంటారు.

కోవిడ్-19 రాకుండా వాక్సిన్ పిల్లలు మరియు యువజనులతో సహా ప్రతి ఒక్కరినీ రక్షిస్తుంది. పిల్లలు మరియు యువజనులు అనారోగ్యం పొందితే వారు తీవ్రమైన అనారోగ్యం పాలుకాకుండా కూడా వాక్సిన్ నివారిస్తుంది.

ఇప్పుడు డెల్టా రకంతో సహా, కొత్త కోవిడ్-19 రకాలు ఉన్నాయి, ఇవి చాలా సులభంగా వ్యాప్తి చెందుతాయి మరియు మరింత తీవ్రమైన లక్షణాలను కలిగించవచ్చు.  వాక్సిన్లు డెల్టా లాంటి రకాలకు వ్యతిరేకంగా రక్షిస్తాయి.

## పిల్లలు మరియు యువజనులకు వాక్సిన్ వేయించడం అనేది మొత్తం సముదాయాన్ని రక్షిస్తుంది.

ఎవరికైనా ఒకసారి వాక్సిన్ ఇస్తే, వారు ఇతరులకు కోవిడ్-19 ను వ్యాప్తి చెందించడం చాలా కష్టం. అర్హత ఉన్న పిల్లలకు వాక్సిన్ వేయిస్తే, అది వీరిని రక్షిస్తుంది:

- ఇంకా వాక్సిన్ వేయించుకోని వారి స్నేహితులను మరియు కుటుంబ సభ్యులను.
- •వయో వృద్ధులు, నిర్దిష్ట  వైద్య లక్షణాలు కలిగి వుండి, కోవిడ-19 నుండి తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం వున్న వారిని రక్షిస్తుంది.

ఎక్కువ మంది పిల్లలు మరియు పెద్దలు వాక్సిన్ తీసుకుంటే, స్కూళ్లు మరియు వ్యాపారాలను తెరిచి ఉంచడం కూడా సులభం అవుతుంది.



## సురక్షితం మరియు ప్రభావవంతం

- యు.ఎస్. చరిత్రలో మరే ఇతర వాక్సిన్ సురక్షత గురించి ఇంతగా పరీక్షింపబడలేదు.
- ఈ వాక్సిన్ వివిధ జాతులు, తెగలు మరియు వయస్సుల వారితో సహా పిల్లలు మరియు యువజనులు మరియు పెద్దలకు సురక్షితమైనదిగా రుజువు చేయబడింది.
- మీ బిడ్డకు భవిష్యత్తులో పిల్లలు పుట్టకుండా వాక్సిన్‌లు చేస్తాయనేదానికి ఎలాంటి రుజువు లేదు.

## ప్రతి ఒక్కరికీ ఉచితం

- మీరు మరియు మీ బిడ్డ **వలస స్థితి** తో సంబంధం లేకుండా ఉచిత వాక్సిన్ పొందగలరు.
- ఉచిత వాక్సిన్ పొందడానికి మీరు లేదా మీ బిడ్డ **గుర్తింపు చూపవలసిన** లేదా **ఆరోగ్య బీమా** కలిగి ఉండాల్సిన అవసరం లేదు.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: **cdc.gov/coronavirus**

# ఏమి ఆశించవచ్చు

మీ బిడ్డకు కోవిడ్-19 కు వ్యతిరేకంగా వాక్సిన్ వేయించిన తర్వాత, వారు స్కూలుకు వెళ్లడం, క్రీడలు ఆడటం మరియు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సందర్శించడం లాంటి సాధారణ కార్యకలాపాలను సురక్షితంగా తిరిగి చేయవచ్చు.



### అపాయింట్‌మెంట్ సమయంలో:

- మీ పిల్లలకు వాక్సిన్ ఇవ్వడానికి ముందు, నర్స్ లేదా డాక్టర్ మీకు దాని గురించి వివరిస్తారు; మీ పిల్లల వైద్య చరిత్రను సమీక్షించి, మీకు ఏవైనా సందేహాలు వున్నాయా అని అడుగుతారు.
- వాక్సిన్ వేయించుకున్న తరువాత మీ పిల్లలకు ఎటువంటి అలర్జీలు లేవని నిర్ధారించుకొవటానికి 15 – 30 నిమిషాలు అక్కడే వేచివుండాలి



## స్వల్ప పార్శ్వప్రభావాలు సాధారణమే

పార్శ్వప్రభావాలు కలగడం అంటే మీ బిడ్డకు కోవిడ్-19 ఉందని అర్థం కాదు.

పార్శ్వప్రభావాలు కలగడం అంటే వాక్సిన్ మీ బిడ్డ శరీరానికి కోవిడ్-19 తో పోరాడటం ఎలాగో నేర్పిస్తున్నది అని అర్థం.

స్వల్ప పార్శ్వప్రభావాలలో ఇవి ఉండవచ్చు:

- ☐ చేతిపై వాక్సిన్ ఇచ్చిన చోట నొప్పి లేదా వాపు
- ☐ అలసట
- ☐ తలనొప్పి
- ☐ కండరాల నొప్పి
- ☐ చలితెరలు
- ☐ జ్వరం
- ☐ వికారం



## తీవ్రమైన పార్శ్వప్రభావాలు చాలా అరుదు

వాక్సిన్లు చాలా సురక్షితమైనవి. మీ పిల్లలు, వాక్సిన్ వేయించకోక పోవతటము వలన కంటే కోవిడ్-19 సంక్రమణ వలన తీవ్రంగా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఎక్కువ.

తక్కువ సంఖ్యలో కొంత మంది యువకులు గుండె మంట (మాయొకరడైటీస్ లేదా పెరికరడైటీస్) లేదా రక్తం గడ్డకట్టడం వంటి దుష్ప్రభావాలు ఎదుర్కొన్నారు.

- తీవ్ర పార్శ్వప్రభావాలు **అత్యంత అరుదు**
- తీవ్ర దుష్ప్రభావాలు చికిత్స ద్వారా **నయం చేయదగినవే**, మరియు వాటిని కలిగిన చాలా మంది కోలుకొని మెరుగు అవుతారు
- • వాక్సిన్ వలన కలిగే దుష్ప్రభావాల కంటే ప్రయోజనాలే ఎక్కువ.

## మరింత సమాచారం కొరకు మీ డాక్టరును అడగండి

**కోవిడ్-19 వాక్సిన్లు మరియు ఇతర ఆవసరమైన వాక్సిన్ల గురించి తెలుసుకోవడానికి మీ పిల్లల డాక్టర్ లేదా నర్సు తో సంప్రదించండి.**

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: **cdc.gov/coronavirus**